బస్తీ దవాఖానలో రికార్డు పరిశీలన..

రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్ బస్తీ దవాఖానను మంగళవారం కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి సందర్శించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. సాయి మాధురిని సేవల వివరాలు అడిగి తెలుసుకుని రిజిస్టర్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
– జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 18:

రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

హిమాయత్ నగర్, ఫిబ్రవరి 18: ఉత్తరప్రదేశ్ కుంభమేళలో చోటు చేసుకున్న వరుస ఘటనలపై సమగ్రమైన విచారణ చేసి , భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహా కుంభమేళ ప్రచారం భారీగా ఉన్నా సౌకర్యాలు మాత్రం శూన్యంగా ఉన్నాయని విమర్శించారు. ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కి సలాటలో 30 మంది, ఢిల్లీ రైల్వేస్టేషన్ లో 18 మంది, రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన పది మంది మృతి చెందినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నప్పటికీ మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు ప్రజలకు అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు.డు లెక్కలు చెబుతున్నట్టు ఆయన తెలిపారు. కుంభమేళ సందర్భంగా మృతి చెందిన భక్తుల కుటుంబాలకు రూ. 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బీసీలకు విద్య, ఉద్యోగాల్లో

ప్రాధాన్యం ఇవ్వాలి

హిమాయత్ నగర్ ,ఫిబ్రవరి18: రాష్ట్రంలోని బీసీలకు జనాభా దమాషా ప్రకారం విద్యా, ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇచ్చి చట్ట సభల్లో రిజర్వేషన్లను కల్పించాలని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. మంగళవారం హిమాయత్ నగర్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల వృత్తులు ధ్వంసమై నూతన ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను అందుకోలేక దుర్భరమైన జీవితాలను బీసీలు గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆ రెండు గ్రామాలకు విద్యుత్ మీటర్లు ఇవ్వండి

విద్యుత్‌శాఖ అధికారులను కలిసి విన్నవించిన నాయకులు

మణికొండ, ఫిబ్రవరి 18 : దశాబ్దకాలంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్ గ్రామాల్లో కొత్తగా విద్యుత్ మీటర్లను ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారంటూ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ మంగళవారం విద్యుత్‌శాఖ డీఈ రమేశ్‌చంద్ర, ఏడీఈ అంబేద్కర్‌లను కలిసి విన్నవించారు. జీవో 111 పరిధిలోకి వచ్చే గ్రామాలకు విద్యుత్ మీటర్లను ఇవ్వడం లేదంటూ అధికారులు చెబుతున్నారని, నిజానికి స్పష్టమైన కారణాలను అధికారులు తెలుపడం లేదని ప్రదీప్ అన్నారు. ఈ ప్రాంతంలో పేద, మధ్య తరగతి ప్రజలే అధికంగా జీవిస్తున్నారని తెలిపారు. కుటుంబాలు విస్తరించడంతో ప్రత్యేకంగా ఇళ్లు నిర్మించుకుని కొత్తగా విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే.. అధికారులు ఇవ్వడం లేదని దీంతో ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రెండు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి పరిష్కరించాలని ప్రదీప్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, డి. వినోద్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఏడీఈ అంబేద్కర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న వట్టినాగులపల్లి గ్రామ ప్రజలు, ప్రదీప్‌కుమార్

గ్జితి వీవ్స్.. పట్టుచీరల ప్రపంచం

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 18(నమస్తే తెలంగాణ): జూబ్లీహిల్స్ రోడ్ నం. 45లో గల గ్జితి వీవ్స్ తమ గ్రాండ్ పట్టు చీర కలెక్షన్స్‌ని హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్‌తో పాటు గ్జితి మేనేజింగ్ డైరెక్టర్లు సౌజన్య, బాబీ తిక్క, టి.శ్రీనివాస్‌లతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు.''ప్రతి కారణానికి చీర, ప్రతి సీజన్‌కి చీర'' అందించడానికి గ్జితి వీవ్స్ నిబద్ధతను తెలియజేస్తున్నదని హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ అన్నారు. ''చీరలు భారతీయ సంస్కృతిలో అంతర్భాగంగా ఉన్నాయని, సంప్రదాయం, గాంభీర్యాన్ని సూచిస్తాయని చెప్పారు. ఈ కలెక్షన్స్ చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందని, చీరలపై వీరికున్న ఫ్యాషన్ వెలకట్ట లేనిదని, గ్జితి వీవ్స్ లో ఉన్నంత సేపు చీరల ప్రపంచం లో ఉన్నట్లుందని ఆర్ట్, డిజైన్స్ చాలా బాగున్నాయని తెలిపారు.

గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలోని ఓ కారు మెకానిక్ షెడ్డులో తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు వచ్చాయి. ఇది గమనించిన స్థానికులు ఆర్‌జీఐఏ పోలీసులు, ఫైర్ అధికారులకు సమాచారం అందజేశారు.వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. విద్యుదాఘాతంతోనే అగ్ని ప్రమాదం జరిగిన్నట్లు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు.అగ్ని ప్రమాదంతో దాదాపు 2 లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

ఎన్ఐఆర్‌డీపీఆర్ ఉద్యోగుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఉద్యోగులు

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి 18: కేంద్ర బడ్జెట్‌లో తమ సంస్థకు నిధులు కేటాయించాలని, భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఉద్యోగులు నిరసనలు తెలిపారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డువలప్‌మ్మెంట్ పంచాయతీరాజ్ ఉద్యోగులు తమ కుటుంబాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి మహాత్మా గాంధీ విగ్రహం వరకు నిరసనకారులు ప్ల కార్డులు, బ్యానర్లు పట్టుకొని నిరసన తెలిపారు. నిధులు కేటాయించాలని సంస్థను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పురోగతిని వెనుకకు నెట్టివేస్తుందని మేధావులు హెచ్చరించినా పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. మొత్తం 222 మంది ఉద్యోగులు, 300 మంది కుటుంబాలు ,పెన్షనర్లు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారంతా వీధిన పడతారని అన్నారు. కార్యక్రమంలో పెన్షనర్లు అసోసియేషన్ నాయకులు మణి, నాయకులు రవీందర్ యాదవ్ ,మురళి, అమర్‌సింగ్, రాజ్‌కుమార్ తో పాటు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

ఆటో కార్మికుల పాట్ట కొట్టిన సీఎం రేవంత్‌రెడ్డి

కొమురవెళ్లి కొండపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంచిరేవుల ఆటోయూనియన్ నాయకులు బీఆర్ఎస్ నేతలను సన్మానిస్తున్న దృశ్యం

మణికొండ, ఫిబ్రవరి 18 : ఆటో కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని నార్సింగి మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కొమురవెళ్లి కొండపోచమ్మ ఆలయంలో యూనియన్ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం యూనియన్ నాయకులు ఆయనను ప్రత్యేకంగా సన్మానించి పూలమాలలతో సత్కరించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై తీరని దెబ్బతీసిందని విమర్శించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీయే ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మంచిరేవుల ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్,ఆటో యూనియన్ నాయకులు అనంతి, నరేందర్, చాపల రమేశ్, సాయి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికతో అసభ్యప్రవర్తన

పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 18 : బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన ఓ వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలను పోలీసులు వెల్లడించారు. గతేడాది దీపావళి రోజు బంజారాహిల్స్ రోడ్డు నంబర్.12లోని సయోధ్యనగర్‌లో నివాసం ఉండే మహ్మద్ అబ్దుల్ నజీర్ ఇంటి టెర్రస్‌పై ఆడుకుంటున్న కూతురు వరుసయ్యే బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. విషయాన్ని బాలిక తల్లి దృష్టికి తీసుకురాగా, సదరు వ్యక్తి ది స్వయాన భర్త చెల్లులు సాహిబా బేగం కొడుకు కావడంతో మౌనంగా ఉండాలని భార్యను సూచించాడు. ఆగ్రహానికి గురైన తల్లి వెంటనే తన కుమార్తెను తీసుకొని తల్లిగారి ఇంటికి వెళ్లిపోయింది. భర్త నుంచి విడాకులు తీసుకుంటున్నట్లు తెలిపింది. కాగా ఈ నెల 8న తిరిగి ఇంటికి చేరుకుంది. ఇదిలా ఉండగా 16న సాహిబా బేగం ఆమెను చితకబాదింది. విషయాన్ని ఆమె సోదరుడికి తెలుపగా, ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగింది.
విషయం పోలీసు స్టేషన్ వరకు వెళ్లడంలో బాలిక ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో బాధిరాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు మహ్మద్ అబ్దుల్ నజీర్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

ఎర్రగడ్డలో చలివేంద్రం ఏర్పాటు

ఏజీ కాలనీ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బోరబండ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ వీరశేఖర్‌ను సన్మానిస్తున్న సలీం జావెద్

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 18: ఎర్రగడ్డ డివిజన్ నేతాజీ నగర్, ఏజీ కాలనీ చౌరస్తాలో ఆల్ మదీనా సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బోరబండ పీఎస్ ఎస్ హెచ్‌ఓ వీరశేఖర్ దీన్ని ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షుడు ఎండీ సలీంజావెద్, కార్యదర్శి మీర్జా షోయబ్ బేగ్, వివిధ మసీదు పెద్దలు షా అలంఖాన్, ఇక్బాల్ అశ్రఫీ, బస్తీల నాయకులు సయ్యద్ నయీమ్, సయ్యద్ రసూల్, హఫీజ్, మెహతాబ్, రబ్బానీ, మెహ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సురేందర్ మాదిగ, రాజనర్సు, శ్యామ్, శంకర్ మాదిగ

ఖైరతాబాద్, ఫిబ్రవరి 18 : వర్గీకరణలో భాగంగా మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమంలో ఎందరో మాదిగలు అసువులు బాసారని, వారికి స్మారకంగా హైదరాబాద్‌లో మాదిగ అమరవీరుల స్మారక భవనానికి స్థలం కేటాయించి ప్రభుత్వమే నిర్మాణం చేపట్టాలన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్డ్, భూదాన్ భూములకు శాశ్వత పట్టాలను అందజేయాలన్నారు. మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, నైపుణ్యశిక్షణాభివృద్ధి కేంద్రాలను స్థాపించాలని, విదేశీ విద్య కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఆయా డిమాండ్లతో ఈ నెల 27, 28 తేదీల్లో నాగార్జునసాగర్లోని ఓ హోటల్‌లో దండోరా రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహాసభల పోస్టర్లను సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్లు చిలుక రాజనర్సు, చింతల శ్యామ్ మాదిగతో కలిసి ఆవిష్కరించారు.

చింతపండు నవీన్ క్షమాపణ చెప్పాలి

లేదంటే మార్చి 11న రెడ్డిమార్చ్ - రెడ్డి జాగృతి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 18 : ఒకే సామాజికవర్గాన్ని లక్ష్యంగా చేసుకొని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్టు రెడ్డిజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవ రెడ్డి అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉద్దేశపూర్వకంగా తన స్వార్థం కోసం ఒక జాతిని కించపరుస్తూ మాట్లాడడం విచారకరమన్నారు. మల్లన్న తమకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలా చెప్పని పక్షంలో పార్టీ నుంచి ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. తమ డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే మార్చి 11న తెలంగాణ వ్యాప్తంగా తమ సామాజికవర్గంతో కలిసి రెడ్డిమార్చ్ పేరుతో ట్యాంక్‌బండ్ దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెడ్డిజాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ..

హోంగార్డు మృతి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 18: రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్న హోంగార్డు మృతి చెందాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం మాసబ్‌ట్యాంక్‌లోని పోలీస్ ఆఫీసర్స్ మెస్ వద్ద విధులు నిర్వహించే హోంగార్డు కె. సత్యనారాయణ (52) ఈనెల 5న విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యలో గాయాలతో రోడ్డుపై పడి ఉన్నాడని మధురానగర్ పోలీసులు అతడి భార్య భవానీకి ఫోన్ చేసి చెప్పారు. అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు అతడిని దవాఖానలో రెండు రోజులపాటు చికిత్స చేయించారు. ఆ తర్వాత ఈనెల 14న వైద్యుల సూచన మేరకు స్కానింగ్ చేయించడంతో అతని మెదడులో రక్తం గడ్డకట్టినట్లు నిర్ధారించారు. గాంధీ దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై లైంగిక దాడికి యత్నించిన స్నేహితుడు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 18 : భర్త వికృత ప్రవర్తన భార్యకు విసుగు తెప్పించింది. దీంతో పది రోజుల క్రితం పిల్లలను ఇంటి వద్దే వదిలేసి భర్తను తీసుకొని పుట్టింకి వెళ్లింది. అదే అదునుగా భావించిన భర్త స్నేహితుడు స్నేహితులతో కలిసి మద్యం సేవించి ఇంట్లోకి వచ్చి మైనర్ అయిన పెద్ద కుమార్తెపై లైంగిక దాడికి యత్నించాడు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం....బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 5లోని దేవరకొండ బస్తీలో మోహన్‌సింగ్ కుటుంబం నివాసం ఉంటుంది. అతను తరచూ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో వికృతంగా ప్రవర్తించే వాడు. తన పిల్లల ఎదుట శారీరకంగా కలువాలని ఒత్తిడి తెచ్చేవాడు. అతడి వేధింపులు భరించలేక పిల్లలను ఇంటి వద్దే వదిలేసి భర్తను తీసుకొని మహబూబ్‌నగర్‌కు వెళ్లింది. కొద్ది రోజులకు తిరిగి ఇంటికి రాగా, దీంతో బాలిక తనకు జరిగిన ఘటనను తల్లికి వివరించింది. విషయాన్ని భర్త దృష్టికి తీసుకురాగా పట్టించుకోలేదు. ఇదిలా ఉండగా, ఈ నెల 17న భర్త మళ్లీ మద్యం సేవించి ఇంటికి వచ్చి మళ్లీ అదే వికృత కోర్కెను కోరాడు. దీంతో విసిగిపోయిన భార్య, భర్త ప్రవర్తనతో పాటు అతని స్నేహితుడు తన కుమార్తెపై లైంగిక దాడికి యత్నించిన విషయాన్ని పోలీసులకు తెలుపగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ ఉద్యోగులు కలిసికట్టుగా ఉండాలి

విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 18: విద్యుత్ ఉద్యోగులంతా కలిసికట్టుగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్యామ్ మనోహర్, ప్రధాన కార్యదర్శి మేడి రమేష్‌లు అన్నారు. విద్యుత్ డివిజన్ కార్యాలయంలో డివిజన్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రీజనల్ సెక్రటరీ మంద యాదయ్య, కృష్ణ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాటేదాన్‌లోని గ్రాండ్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ చదవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికే దిక్సూచి అని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఉద్యోగుల సంక్షేమానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రయ్య, అడిషనల్ సెక్రటరీ సోమ్లా, కంపెనీ ప్రెసిడెంట్ ఆనంద్‌బాబు, నర్సింహులు, జైపాల్, చంద్రమౌళి, యాదయ్య, వెంకటేష్, అర్జున్, కిషన్, మహేష్, సంపత్, శ్రీకాంత్, పరశురాం, రాకేష్, కుమార్, రాములు, రాజు, శ్రీనివాసులు, నర్సింహ, శ్రీధర్, వినోద్, సుధీర్, అశోక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సంఘం అధ్యక్షులు శ్యామ్ మనోహర్, ప్రధాన కార్యదర్శి మేడి రమేష్

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

అభయ ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న డాక్టర్ అడికే మహేందర్

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 18: దేవాలయాల అభివృద్ధి ప్రతిఒక్కరు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ అడికే మహేందర్ సూచించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మిగూడలోని భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయంలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించి అభినందించారు. అనంతరం డాక్టర్ అడికే మహేందర్ మాట్లాడుతూ తనవంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేవాలయాల్లో మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ర్యాపిడో డ్రైవర్ పై దాడి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 18: కారుకు అడ్డుగా ఉన్నాడనే నెపంతో ఓ ఆటోడ్రైవర్ పై దాడికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన ఆర్ . సంతోష్ (19) ఆటో డ్రైవర్. సోమవారం మధ్యాహ్నం వెంగళరావునగర్‌కు చెందిన ఓ మహిళ ర్యాపిడో ద్వారా ఆటోను బుక్ చేసుకుంది. ఆమె నివాసం వద్దకు చేరుకొని ఆటోడ్రైవర్ సంతోష్ వేచి చూస్తుండగా కారులోంచి ఓ వ్యక్తి వచ్చి ఆటో పక్కకు జరపాలని దుర్భాషలాడాడు. కారు దిగొచ్చి సంతోష్‌పై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగక ఆటో అద్దాలను ధ్వంసం చేశాడు. ఈ వ్యవహారం మొత్తం అక్కడే ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. దాడికి పాల్పడింది జవహర్‌నగర్‌కు చెందిన భరత్‌గా పోలీసులు గుర్తించారు. దాడిలో గాయపడిన సంతోష్ మధురానగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ నిరాకరణతో యువకుడు ఆత్మహత్య

తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 18:అటు ప్రేమించిన యువతి నిరాకరించడంతోపాటు ఇటు తల్లి మందలించడంతో..సినీ కార్మికుడైన యువకుడు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాదగిరినగర్ లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా అల్లాపురానికి చెందిన అజయ్ (24) హైదరాబాద్ లో సినీ పరిశ్రమలో మూవీ సెట్టింగుల్లో సహాయకుడిగా పనిచేస్తూ యాదగిరి నగర్ లో నివాసం ఉంటున్నాడు.
అక్కడే సినీరంగంలో పనిచేసే జూనియర్ ఆర్టిస్ట్ యువతి (19) పరిచయమైంది. తనని ప్రేమించాలని తరచూ వెంటపడేవాడు. కాగా మంగళవారం యువతితో మాట్లాడేందుకు యువతి ఇంటి వద్దకు వెళ్లాడు. ఆమె అతనితో మాట్లాడేందుకు నిరాకరించింది.అతడిని చూడగానే తలుపులు బిగించుకుని లోపలికి వెళ్లిపోయింది ఆ యువతి. అయినప్పటికీ ఇంటి వద్దకు వెళ్లి తలుపులు తట్టి బయటికి రావాలని కోరాడు. అయినప్పటికీ ఆ యువతి బయటకు రాలేదు. దీంతో అతడు తిరిగి ఇంటికి వెళ్లిపోయాడు. మూవీ సెట్స్ లో పనిచేసే పరిచయస్తుడైన శ్రీనివాస్ కు అజయ్ పెట్టె బాధలను ఫోన్ చేసి చెప్పుకుంది. విషయాన్ని శ్రీనివాస్ ఆ యువతి తల్లికి ఫోన్ చేసి చెప్పాడు. దాంతో అతడి తల్లి అజయ్‌ని మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన అజయ్ మంగళవారం మధ్యాహ్నం ఇంట్లోని ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి స్వరాజ్యం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ఘటనలో ఇద్దరు మహిళలు అదృశ్యం

దండు దివ్యభార్గవి (ఫైల్).

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 18: రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మహిళలు అదృశ్యమయ్యారు. బోరబండ పీఎస్ పరిధి లో చోటు చేసుకున్న ఈ ఘటనల వివరాల ప్రకారం..ఏపీలోని ఒంగోలు జిల్లాకు చెందిన 23 ఏండ్ల దండు దివ్యభార్గవి విద్యాభ్యాసం కోసం నగరానికి వచ్చి 3 ఏండ్లుగా వెంగళరావు నగర్ సమీపంలోని ఓ హాస్టల్ లో